నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
బుధవారం | అక్టోబర్ 09, 2024 | www.navatelangana.com

పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గంలో పలువురికి చోటు





జన్నారం : పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గంలో మండలానికి చెందిన పలువురికి చోటు దక్కిందని ఆ సంఘం మండల అధ్యక్షుడు కట్టా రాజమౌళి తెలిపారు. రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులుగా పిట్ట రాజారావు, గాజుల చంద్రశేఖర్, జాడి పోచయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొట్ట రాజన్న, మహమ్మద్ యాకూబ్, బానోతు రవీందర్, కార్యదర్శులుగా విద్యాసాగర్, బైరి లక్ష్మీనారాయణ, బొద్దుల స్వామికి రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించింది. వీరికి పలువురు అభినందనలు తెలిపారు. రాష్ట్ర కార్యవర్గంలో మండల పీఆర్‌టీయూ నాయకులకు చోటు లభించడానికి కారకులైన తిరుమలరెడ్డి ఇన్నారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ న్యాయవాదిగా పోరెడి దయాకర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా ప్రభుత్వ న్యాయవాదిగా పోరెడి దయాకర్ నియమితులయ్యారు. సోమవారం న్యాయశాఖ కార్యదర్శి నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. మంగళవారం ఆయన విధుల్లో చేరారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో పాటు జిల్లా న్యాయమూర్తి, అదనపు న్యామూర్తి, ఇతర న్యాయమూర్తులను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన దయాకర్‌ను బార్ అసోసియేషన్ సభ్యులు సన్మానించి అభినందనలు తెలిపారు.



కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి



సారంగాపూర్ : స్వర్ణ వాగులో విద్యుత్ తీగల సాయంతో చేపలు పట్టే సమయంలో ప్రమాదవశాత్తు షాక్ సర్క్యూట్‌తో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..బజార్‌హత్నూర్ మండలం మడేపల్లి గ్రామానికి చెందిన సంతోష్(26) స్వర్ణ గ్రామానికి చెందిన బొడకుంటి రాజేశ్వర్ వద్ద పాలేరుగా పనిచేస్తున్నాడు. సోమవారం వ్యవసాయ పనులకని వెళ్లి స్వర్ణ వాగు సమీప వ్యవసాయ పంపు సెట్ నుండి కరెంట్ కనెక్షన్ తీసుకొని చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తాకి మృతి చెందాడు. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో మంగళవారం సంతోష్ కోసం వెతుకుతుండగా వాగు సమీపంలో మృతదేహం కనిపించింది. తండ్రి అర్జున్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

ఏరియా అధికారులతో జీఎం సమీక్ష



నస్పూర్: జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి మంగళవారం ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీని ఏర్పాటు చేసి గనులు, విభాగాలలో సంస్థ పురోగతిని ఉద్యోగులందరికీ తెలియపరుస్తూ, వారందరికీ భోజన సదుపాయాన్ని కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం సత్యనారాయణ, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు శ్రీనివాస్, ఏవి రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఏజెంట్లు గోపాల్‌సింగ్, రాముడు, శ్రీధర్, డీజీఎం ఐఈడీ చిరంజీవులు, డీజీఎం ఏరియా వర్క్ షాప్ రవీందర్, ఇన్‌చార్జి డీజీఎం పర్సనల్ రాజేశ్వర్, డీజీఎం సీహెచ్‌పీ చంద్ర లింగం, పర్చేజ్ ఎస్ఈ చంద్రశేఖర్, ఏరియా సర్వే అధికారి వెంకటేశం, వివిధ గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, వెంటనే అమలు చేయాలని ఎన్పీఆర్డీ సంఘం అధ్యక్షుడు నగేష్ డిమాండ్ చేశారు. మంగవారం పట్టణంలోని సుందరయ్య భవనంలో సంఘం జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించే దివ్యాంగుల సభ కరపత్రాలను విడుదల చేశారు. ఎన్నికల కంటే ముందు దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక హామీలను ఇచ్చి విస్మరించాయని నగేష్ అన్నారు. ప్రభుత్వాల తీరుకు నిరసనగా ఉద్యమ కార్యాచరణతో పాటు భవిష్యత్తు పోరాటలపై చర్చించేందుకు 25న హైదరాబాద్‌లో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24న సుందరయ్య భవనం వద్ద జెండా ఆవిష్కరించి హైదరాబాద్ బయల్దేరనున్నట్టు పేర్కొన్నారు. దివ్యాంగులు సభకు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డీ జిల్లా కార్యదర్శి ఆరీఫా బేగం, శత్రుఘన్, అనసూయ, పొచ్చన్న పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



జైపూర్: దుకాణాదారులు చెత్తను రోడ్లపై వేయకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపురావు సూచించారు. మంగళవారం గంగిపల్లి, పెగడపల్లి గ్రామాల్లో పారిశుధ్య పనులు పరిశీలించారు. మొదట మొబైల్ యాప్ తనిఖీలో భాగంగా గంగిపల్లిలో పారిశుధ్య కార్యక్రమాలను యాప్ తనిఖీలో భాగంగా పరిశీలించారు. గ్రామ పంచాతీల్లో ప్రతి రోజు రోడ్లు, మురుగు కాలువాలు శుభ్రం చేయించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా ఇంటింటి చెత్త సేకరించి, ప్లాస్టిక్ కవర్లను సెగ్రిగేషన్ షెడ్లకు తరలించాలని తెలిపారు. వాటర్ ట్యాంకులు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించాలన్నారు. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించారు. పెగడపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ సర్వే వెంటనే పూర్తి చేయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పావని, భాస్కర్ పాల్గొన్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో రైళ్లను పునరుద్ధరించండి



జైపూర్: పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో రైళ్లను పునరుద్ధరించాలని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కోరారు. మంగళవారం సౌత్ సెంట్రల్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ నాగ్యా, జనరల్ మేనేజర్ ఆఫ్ సౌత్ సెంట్రల్ రైల్వే అరుణ్ కుమార్ జైన్ కలిశారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధి ఓదెల, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, రేచినిలలో కొత్త రైళ్ల ప్రారంభించాలని కోరారు. రైళ్ల ప్రారంభంతో పాటు అభివృద్ధి పనులు, వివిధ స్టేషన్లలో రైళ్ల నిలుపుదల ఆవశ్యకతను రైల్వే అధికారులను కలిసి వివరించారు.

మళ్లీ రెవెన్యూ యోగం..!

- తెరపైకి వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థ
- పాత వ్యవస్థను పునరుద్ధరణకు సర్కారు అడుగులు
- పరీక్ష నిర్వహించి తీసుకుంటామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు
- ఆందోళనలో వీఆర్వో, వీఆర్ఏలు
- ఇప్పటికే సీనియారిటీ పోయిందని ఆవేదన

గతంలో రెవెన్యూ శాఖలో కీలకంగా వ్యవహరించి గ్రామాల్లో ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి అన్నీ తామై ఓ వెలుగు వెలిగిన వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను పునరుద్ధరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. గ్రామస్థాయిలో రెవెన్యూ శాఖను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో తిరిగి వారి సేవలను వినియోగించుకోవాలనే ఆలోచన చేస్తోంది. రెవెన్యూ శాఖలో వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇతర శాఖల్లో పనిచేస్తున్న వీఆర్ఓ, వీఆర్ఏలు ప్రభుత్వ ఆలోచనలను స్వాగతిస్తూ మాతృశాఖలో వెళ్లి హాయిగా విధులు నిర్వర్తించుకోవచ్చనే ఉత్సాహంలో ఉన్నారు.

నవతెలంగాణ-కెరమెరి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఏర్పడ్డాక చాలా కాలం రెవెన్యూ వ్యవస్థ నడిచింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండోసారి అధికారంలోకి వచ్చాక వీఆర్ఓ, వీఆర్ఏలను ఇతర శాఖలకు బదిలీ చేసింది. అంతకుముందు రెవెన్యూ వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చారు. చివరగా గ్రామ స్థాయిలో వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థే లేకుండా చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను పునరుద్ధరించాలని ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఉమ్మడి రాష్ట్రంలో 2007 నుండి వీఆర్ఓ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. 2002లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న కాలంలో (విలేజ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్) వీఏఓలకు ఆదనంగా గ్రామ దర్శకులుగా బాధ్యతలు అప్పగించి వేతనం పెంచారు. 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారిని వీఆర్వోలుగా గుర్తించి, గ్రామ రెవెన్యూ బాధ్యతలను అప్పగించారు. ఆనాటి నుండి వీఆర్వోలుగా కొనసాగుతున్నారు. 2014లో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ధరణిని తీసుకొచ్చింది. ఈ క్రమంలో రెవెన్యూ శాఖలో జరిగిన అనేక మోసాలు, కుప్పలు తిప్పలుగా ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖలోని వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను 2020లో రద్దు చేసింది. వారందరినీ ప్రభుత్వంలోని ఇతర 36 శాఖల్లోకి సర్దుబాటు చేసింది. ఈ విషయంపై వీఆర్వోలు, వీఆర్ఏలు కోర్టుకు వెళ్లగా ఇప్పటికీ కేసు రిజర్వులోనే ఉంది.

బదలాయింపులో అన్యాయం

2021 ఆగస్టులో జరిగిన వీఆర్ఏల బదలాయింపుల్లో వారి విద్యార్హతను బట్టి మున్సిపాలిటీ కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్, కళాశాలలో జూనియర్ అసిస్టెంట్, ఇరిగేషన్, వెటర్నరీతో పాటు పలు శాఖల్లో సర్దుబాటు చేశారు. ఆసిఫాబాద్ జిల్లాలో సుమారు 103 మంది వీఆర్వోలు ఉండగా 317 మంది వీఆర్ఏలు వివిధ శాఖల్లో చేరి విధులు నిర్వర్తిస్తున్నారు. వయస్సు పైబడి, మరణించిన వారసులు అతి కొద్ది మంది మాత్రం అదే శాఖలో పని చేస్తున్నారు. వీఆర్వో వ్యవస్థను రద్దు చేయడంతో వారందరినీ ఇతర శాఖలోకి సర్దుబాటు చేయగా జూనియర్ అసిస్టెంట్లుగా, ఆయా శాఖలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే రెవెన్యూ శాఖలో పనిచేసినప్పటికీ వారందరూ ఆయా శాఖల్లో జీరో సర్వీసు నుంచి ఉద్యోగ ప్రస్థానం మొదలు పెట్టారు. రెండేళ్ల ప్రొబేషనరీ కాల వ్యవధి తర్వాత ఇటీవలే వారి రెగ్యులరైజేషన్ మొదలైంది. దీంతో 15 ఏళ్ల పాటు చేసిన సర్వీస్ వృథా అయిపోయింది. కొద్ది రోజుల్లో వీఆర్వో నుంచి సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతులు పొందుతారన్న తరుణంలో గత ప్రభుత్వం వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేయడంతో అర్హత ఉన్న వారంతా సర్వీసులను కోల్పోయి ఉద్యోగోన్నతులకు దూరమయ్యారు.



మంత్రి వ్యాఖ్యలతో ఆందోళన

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో వీఆర్వోలు ఆందోళనలో ఉన్నారు. వీరి నియామకానికి సంబంధించిన అభ్యర్థుల సామర్థ్యాలను పరీక్షించడానికి పరీక్ష నిర్వహిస్తామని, రెవెన్యూ సర్వీస్‌లోకి రావాలంటే పరీక్ష రాయాల్సిందేనని స్పష్టం చేయడంతో ఇప్పటివరకు నూతన ఉత్తేజంతో ఉన్న వీఆర్వో, వీఆర్ఏలు ఆందోళన చెందుతున్నారు.

మా ఉద్యోగాలు మాకివ్వడానికి పరీక్షలెందుకు : గెడం నారాయణ, ఇరిగేషన్ జూనియర్ అసిస్టెంట్, ఆసిఫాబాద్



సుంకరి నుంచి వీఆర్వో వరకు కొన్నేండ్ల పాటు రెవెన్యూ శాఖలో పని చేశాను. అకస్మాత్తుగా వీఆర్వో, వీఆర్ఏలను ఇతర శాఖలకు పంపించారు. అక్కడ సర్వీసులో జూనియర్ అయ్యాం. చాలా కాలంగా రెవెన్యూ వ్యవస్థలో పనిచేశాం కాబట్టి మమ్మల్ని తీసుకుంటే ప్రభుత్వానికి మేలు జరుగుతుంది. పరీక్ష పేరుతో మమ్మల్ని దూరం చేయాలనుకుంటే ప్రభుత్వానికి నష్టం జరుగుతుంది. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న సర్వీసు నష్టపోకుండా చూడాలి.

మాతృ శాఖలోకి తీసుకోవాలి : ఎ.రామారావు, రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ కాలేజీ, జైనూర్



వీఆర్వో సేవలను ప్రభుత్వం గుర్తించాలి. గత ప్రభుత్వం మాకు అన్యాయం చేసింది. నేను సిర్పూర్(టి)లో వీఆర్వోగా పదేళ్ల పాటు పని చేశాను. ప్రస్తుతం జైనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రికార్డింగ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాను. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు వీఆర్వో, వీఆర్ఏలకు నష్టం చేకూరేలా ఉండకూడదు. ప్రభుత్వం ఆలోచించి తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి.

మిల్లుకు నష్టం కలిగేలా లారీ అసోసియేషన్ డిమాండ్లు

- వాటిని నెరవేర్చే పరిస్థితుల్లో లేము
- ఇప్పటికే లారీలకు అధిక మొత్తంలో కిరాయిలు చెల్లిస్తున్నాం
- సిర్పూరు పేపర్ మిల్లు యాజమాన్యం స్పష్టీకరణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

'కాగజ్‌నగర్ లారీ అసోసియేషన్ డిమాండ్లు సహేతుకంగా లేవు. ఆ డిమాండ్లను ఆమోదించే పరిస్థితులలో కంపెనీ లేదు. రాతపూర్వకంగా చేసుకున్న ఒప్పందాలనే లారీ అసోసియేషన్ ఉల్లంఘిస్తోంది. ఇపుడు మళ్లీ లారీలను నిలుపుదల చేయడంతో మిల్లుకు భారీగా నష్టం వాటిల్లుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే మిల్లును మూసివేయడం తప్ప మాకు ఏ దారి లేదు'. అని సిర్పూరు పేపర్ మిల్లు జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి స్పష్టం చేశారు. మంగళవారం మిల్లులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎంఎస్ గిరి మాట్లాడారు. గత సెప్టెంబర్‌లోనే లారీ అసోసియేషన్, మిల్లు ప్రతినిధులు, అప్పటి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, డీఎస్పీ సమక్షంలో చర్చలు జరిగాయని, అప్పట్లో రేట్ల ఖరారుతో పాటు దేశంలోని 14 స్టేషన్‌లకు పేపర్ రవాణాకు స్థానిక లారీ అసోసియేషన్‌తో ఒప్పందం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం నాలుగు యంత్రాల ద్వారా పేపర్ ఉత్పత్తి అవుతోందని, కొత్త యంత్రం స్థాపించి, దాని ద్వారా పేపర్ ఉత్పత్తి అయితే అప్పుడు మళ్లీ కొత్త ఒప్పందానికి అంగీకారం కుదిరిందని తెలిపారు. ఇది జరిగి ఆరు నెలలు గడువకముందే ఈ ఏడాది మార్చిలో మరోసారి లారీ అసోసియేషన్ సభ్యులు కొత్త డిమాండ్లతో ముందుకు రాగా అప్పుడు మరో కొత్త స్టేషన్‌కు పేపర్ రవాణాకు ఒప్పందం జరిగినట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలోని 15 స్టేషన్‌లకు మిల్లు నుండి పేపర్ రవాణాకు స్థానిక లారీ అసోసియేషన్‌తో ఒప్పందం కుదిరిందని, అదేవిధంగా కిరాయి విషయంలో దేశంలోని పేపర్ పరిశ్రమల కంటే అధికంగా ఎస్పీఎం యాజమాన్యం చెల్లిస్తోందని తెలిపారు. ప్రస్తుతమున్న పోటీ ప్రపంచంలో బిల్ట్, ఐటీసీ, ఏపీ పేపర్ మిల్లుల యజామాన్యాలు చెల్లిస్తున్న దాని కంటే అధిక మొత్తంలో ఎస్పీఎం యాజమాన్యం లారీ కిరాయిలు చెల్లిస్తోందని అన్నారు. అయినా గత నెల 29 సాయంత్రం నుండి లారీ అసోసియేషన్ పేపర్ లారీలను నిలుపుదల చేసిందని అన్నారు. మొత్తం 33 లారీలలో 750 టన్నుల పేపర్ లోడ్ అయి ఉందని, దీని విలువ 5.71 కోట్లు ఉంటుందని తెలిపారు. ఈ లారీలను నిలుపుదల చేయడంతో మార్కెట్‌లో జేకే యాజమాన్యానికి చెడ్డపేరు రావడంతో పాటు పేపర్ ఆర్డర్లు తగ్గిపోతున్నాయని తెలిపారు. ఇప్పటికే గతంతో పోలిస్తే 30 శాతం ఆర్డర్లు తగ్గాయని, దీంతో మిల్లు మనుగడ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులు తలెత్తుతున్నాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితిని చక్కదిద్దేందుకు పలుమార్లు చర్చలు జరిగినా సఫలం కావడం లేదని అన్నారు. లారీ అసోసియేషన్ డిమాండ్లను నెరవేర్చే పరిస్థితులలో తాము లేమని మరోసారి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో చీఫ్ మేనేజర్(హెచ్ఆర్) రమేష్‌రావు, జనరల్ మేనేజర్(కమర్షియల్) ఎం.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీఎం జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

- ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను రికార్డులు సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం మండలంలోని మోతుగూడ గ్రామంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్-2020 పథకంలో అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్దీకరణ కొరకు అందిన దరఖాస్తులను రికార్డులు సరి చూసి క్షేత్రస్థాయిలో సదరు ప్లాట్ల భౌగోళిక స్థితిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిషేధిత, ప్రభుత్వ భూములు, చెరువు శిఖం, వాగుల సంబంధిత భూముల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేతస్థాయి పరిశీలనకు వెళ్లినప్పుడు దరఖాస్తుదారుడికి సమాచారం అందించి దరఖాస్తు సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ పథకంలో అందిన దరఖాస్తులకు సంబంధించిన భూముల సర్వే నంబర్ ప్రకారం రికార్డులు, మ్యాప్‌లు సరి చూసుకొని తదుపరి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతిగౌడ్, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
2
బుధవారం | అక్టోబర్ 09, 2024 | www.navatelangana.com

ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఆదివాసీ విద్యార్థి

నవతెలంగాణ-నార్నూర్



మండలంలోని మరపగూడ గ్రామానికి చెందిన ఆదివాసీ విద్యార్థి పూసం అశోక్ రెండో విడత కౌన్సెలింగ్‌లో టీఆర్ఆర్ మెడికల్ సైన్స్ కాలేజ్ సంగారెడ్డిలో ఎంబీబీఎస్‌లో సీటు సాధించాడు. పదో తరగతి సిర్పూర్(యు) మోడల్ స్కూల్, ఇంటర్ టీటీడబ్ల్యూ ఐఐటీ స్టడీ సెంటర్ రాజేంద్ర నగర్‌లో పూర్తి చేశాడు. ఎంబీబీఎస్ అర్హత పరీక్షలో 446 మార్కులు సాధించి, సీటు సాధించడంతో మంగళవారం ఆదివాసీ సంఘాల నాయకులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి, విద్యార్థికి అభినందనలు తెలిపారు.

కుమురంభీం వర్ధంతికి పూర్తిస్థాయి ఏర్పాట్లు

నవతెలంగాణ-ఉట్నూర్



జోడేఘాట్‌లో ఈనెల 17న నిర్వహించే కుమురంభీం వర్ధంతికి పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని ప్రాజెక్ట్ అధికారి కుష్బు గుప్తా అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి వర్ధంతికి సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ ఆదివాసుల సంక్షేమం కోసం పోరాడిన కుమురంభీం వర్ధంతిని ఘనంగా నిర్వహించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వర్ధంతికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

మున్సిపాలిటీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలనీ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్మికులు గత 8రోజుల నుంచి సమ్మె చేస్తున్న కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలిపారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న ఒప్పంద కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని, ఈ ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గైని మురళీమోహన్, సాయికిరణ్, మున్సిపాలిటీ యూనియన్ అధ్యక్షుడు మల్లేశు, నాయకులు రాజమణి, రజిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-తలమడుగు



ఈనెల 4న మండలంలోని ఖోడద్ సబ్‌సెంటర్ ముందు ద్విచక్రవాహనానికి కుక్కలు అడ్డు రావడంతో కిందపడి తీవ్ర గాయాలైన కర్నేవార్ గణేష్(53) రిమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భీంపూర్ మండలం కరంజి(టి) గ్రామానికి చెందిన కర్నేవార్ గణేష్ సహకార సంఘం ఉద్యోగి ఈనెల 4న జిల్లా కేంద్రం నుంచి తాంసి మండల కేంద్రానికి వి ధులు నిర్వహించేందుకు వెళుతుండగా రోడ్డుపై కుక్కలు అడ్డు రావడంతో రోడ్డుపై పడటంతో తలకు తీవ్రమైన గాయాలు కాగా, రిమ్స్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు పంపించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు తిరిగి రిమ్స్‌కు పంపించారు. కాగా సోమవారం రాత్రి మృతి చెందినట్టు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అంజమ్మ తెలిపారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

నవతెలంగాణ-బోథ్



పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన 43 మంది లబ్ధిదారులకు రూ.12.57 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్, అలాగే 98 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ. 98లక్షల 11వేల 368 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు వివిధ సమస్యలతో, అనారోగ్యంతో ప్రయివేటు ఆస్పత్రిలో చేరి చికిత్స చేసుకున్న ప్రతి ఒక్కరికి బిల్లులను తమ దగ్గరికి తీసుకొని వస్తే ప్రభుత్వం నుంచి సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు సురేందర్ యాదవ్, శ్రీధర్‌రెడ్డి, చట్లపల్లి సదానందం, నాయకులు, ఈశ్వర్, స్వామి, సంతోష్, భీమ్ రావు, వెండి సోమేష్ పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు రక్తదానం



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

గత కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆదిలాబాద్ మండలంలోని బీంసరి గ్రామానికి చెందిన తులసి గంగమ్మ అనే మహిళకు ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రుపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో యువకుడు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. రిమ్స్‌లో చికిత్స కోసం వచ్చిన బాధితురాలికి వైద్యులు బి పాజిటివ్ రక్తం అవసరమని కుటుంబ సభ్యులకు సూచించారు. వెంటనే వారు సామ రూపేష్‌రెడ్డిని సంప్రదించగా ఆయన వెంటనే జైనథ్ మండలం కూర గ్రామానికి చెందిన గంగం దత్తురెడ్డి అనే యువకుడితో బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేయించారు. దీంతో అత్యవసర సమయంలో స్పందించిన సామ రుపేష్‌రెడ్డికి యువకుడికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం నేరం

నవతెలంగాణ-లోకేశ్వరం

మండల కేంద్రం నుంచి ధర్మోర, దేగాం వెళ్లే రోడ్డుపై ఆ ప్రాంతంలోని రైతులు సాగు చేసిన మొక్కజొన్న, సోయా, వరి వివిధ రకాల ధాన్యం కుప్పలను రహదారిపై ఆరబెడుతున్నారు. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై పలువురు వాహనదారులు ఎస్సై అశోక్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎస్సై మంగళవారం రోడ్డుపై ధాన్యాన్ని ఆరబెట్టిన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెట్టుకోవాలని, వాహనాల చట్టం ప్రకారం రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం నేరమని సూచించారు. రోడ్డుపై ధాన్యం ఆరబెట్టడం రోడ్డుకు అడ్డంగా బండరాళ్లను పెట్టడం, రాత్రి సమయాల్లో ధాన్యం పై నల్లటి కవర్లను కప్పటం వలన ప్రమాదాలు జరిగితే ఆ రోడ్డు ప్రమాదానికి కారణమైన రైతులపైన కేసులు నమోదవుతాయని తెలిపారు. ఈ విషయాన్ని గమనించి, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

పత్తి కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వచ్చే 150 రోజుల పాటు జరిగే పత్తి కొనుగోలు సేకరణను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి తప్పిదాలు తలెత్తకుండా, నిర్లక్ష్యం వహించకుండా, రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామలదేవితో కలిసి ఆర్డీఓ, తహసీల్దర్లు, వ్యవసాయ అధికారులతో పత్తి కొనుగోలు సేకరణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో అన్ని మౌళిక వసతులు కల్పించాలని, ముందస్తు ప్రణాళికతో అన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. పత్తి రైతు పండించిన పత్తికి కనీస మద్దతు ధర రూ.7,521 సీసీఐ వారిచే కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రైతులు సీసీఐకి పత్తి పంటను అమ్ముకునే ముందు సూచనలు పాటించాలన్నారు. ఆధార్ ప్రమాణీకరణ ప్రక్రియ ముగిసిన తదుపరి, ఆధార్‌తో అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతా సంఖ్యకు మాత్రమే సీసీఐ వారు డబ్బులు జమ చేస్తారని అన్నారు. అందరు రైతులు ఒకేసారి కాకుండా దశల వారిగా కొనుగోలు కేంద్రానికి రావాలన్నారు. ఆదిలాబాద్ అర్బన్, రూరల్, బోథ్, సొనాల, నేరడిగొండ, పొచ్చెర, ఇంద్రవెల్లి, నార్నూర్, ఇచ్చోడ, బేలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. పత్తి అమ్మకానికై రైతు స్వయంగా సీసీఐ కొనుగోలు కేంద్రానికి రావాలన్నారు. ఆధార్ ప్రామాణీకరణతో మాత్రమే సీసీఐ పత్తి కొనుగోళ్లు చేస్తుందన్నారు. ఆధార్ ప్రమాణీకరణ జరిగిన తరువాతనే పత్తి పంట కొనుగోలు ప్రక్రియ మొదలవుతుందన్నారు. రైతు సోదరులు జిల్లా యంత్రాంగానికి మార్కెట్ కమిటి, సీసీఐ అధికారులకు పత్తి కొనుగోళ్ళు సజావుగా నడిపేందుకు సహకరించాలని అన్నారు.

రైతులను మోసం చేసిన రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రైతు రుణమాఫీ పేరిట రైతాంగాన్ని మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రధానితో సైతం పచ్చి అబద్దాలతో కూడిన లేఖలు పంపుతున్నారని మాజీ మంత్రి జోగు రామన్న ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఇరవై లక్షల మంది రైతులకు రుణమాఫీ జరగాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ విషయంలో అన్నదాతలను మోసం చేశారని మండిపడ్డారు. రుణమాఫీ పేరిట రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. రైతులను మోసం చేసిన ముఖ్యమంత్రిపై సైతం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటికీ ఇరవై లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాల్సిన అవసరముందని, మంత్రులు సైతం ఈ విషయంలో పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని స్వయంగా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ సంగతేంటని ప్రశ్నించారు. అసత్య ప్రచారాలు, బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ వాటిని నెరవేర్చడంలో మాత్రం తడబడుతోందని అన్నారు. అన్నదాతలకు న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా సమన్వయ అధ్యక్షులు రోకండ రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు విజ్జగిరి నారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్‌లు, మెట్టు ప్రహ్లాద్, యాసం నర్సింగరావు, కుమ్ర రాజు, నవాతే శ్రీనివాస్, ఆసిఫ్ పాల్గొన్నారు.

విపత్కర పరిస్థితుల్లో ఎయిర్ ఫోర్స్ సేవలు ఉపయోగం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విపత్కర పరిస్థితులతో పాటు యుద్ధ సమయంలో ఎయిర్ ఫోర్స్ సేవలు ఎంతగానో ఉపయోగపడుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం ఇండియాన్ ఎయిర్ ఫోర్స్ డేను పురస్కరించుకొని సైనిక సంక్షేమ శాఖకార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ గౌస్ ఆలం, యాపల్‌గూడ రెండో బెటాలియన్ కమాండెంట్ నితిక పంత్‌తో కలిసి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి తినిపించారు. ఇందులో భాగంగా ఆర్మీ వితంతుకు ప్రభుత్వ తరపున అందించే రూ.2 లక్షల చెక్కును అందించారు. అదే విధంగా ఇటీవల ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు సాధించిన చిన్నారి సాయి లోహిత్‌ను సత్కరించారు. అనంతరం ఆర్మీ కోటాలో ముగ్గురికి ఎంబీబీఎస్‌లో సీటు రావడంతో వారికి లెటర్లను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ యుద్ధ సమయంలో ఎయిర్ ఫోర్స్ సేవలు ఎంతో అవసరమవుతాయన్నారు. విపత్తులు వచ్చిన సమయంలో కూడా ఎయిర్ ఫోర్స్ ద్వారానే ప్రజలకు సహాయం అందించడం జరుగుతుందన్నారు. ప్రాణాలను కూడా లెక్క చేయకుండా ఆర్మీ జవాన్లు, ఎయిర్ ఫోర్స్ సిబ్బంది ఎంతగానో కృషి చేస్తుందన్నారు. వారికంటూ ఒక రోజు ఉండటం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు కూడా బాధ్యతగా దేశ సేవ కోసం ప్రాణాలను త్యాగం చేస్తున్న జవాన్ల సేవలను గుర్తించాలన్నారు. వారి కుటుంబ సభ్యులకు బాసాటగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కెప్టెన్ మేజర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శంకర్, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

12న విజయదశమి వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

చెడుపై మంచి సాధించిన విజయాన్ని దసరాగా జరుపుకుంటామని, పట్టణంలో ఆ వేడుకలను ఈనెల 12న నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. మంగళవారం దస్నాపూర్‌లోని దసరా మైదానంలో ఏర్పాట్లను పరిశీలించి, హిందు సమాజ్ ఉత్సవ సమితి సభ్యులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ ఈనెల 12న దసరా వేడుకల్లో భాగంగా కన్యక పరమేశ్వరి ఆలయం నుంచి ర్యాలీ దసరా మైదానం వరకు వస్తుందన్నారు. ఇక్కడ రావణ దహనంతో పాటు ఇతర కార్యక్రమాలుంటాయన్నారు. వాటికి సంబంధించి భూమిపూజ చేశామన్నారు. పండుగలను సంస్కృతి, సాంప్రదాయాలు చాటేలా నిర్వహిస్తూ, వచ్చే తరం వారికి తెలియజేయాలన్నారు. హిందువుల పండుగలు, ఆచరాలు, గొప్పతాన్ని నేడు ప్రపంచ దేశాలు వీక్షిస్తున్నాయన్నారు. ప్రస్తుతం ఇతర దేశాల్లో అల్లర్లు, దాడులు, మరణహోమం కొనసాగుతున్నాయని, భారత దేశంలో ప్రశాంత వాతావరణం ఉందన్నారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు బొంపల్లి హన్మండ్లు, స్థానిక కౌన్సిలర్ భరత్, నాయకులు కోరెడ్డి లెనిన్, రఘుపతి, లాలామున్న, ఆకుల ప్రవీణ్, రాళ్లబండి మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

రెంకోని వాగు అప్రోచ్ రోడ్డుకు మరమ్మతులు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

మండలంలోని దిలావర్‌పూర్ సమీపంలో రెంకోని వాగుపై ఎత్తు పల్లంగా మారిన అప్రోచ్ రోడ్డుకు అధికారులు మరమ్మతు పనులు చేశారు. 'గుంతల మయంగా రెంకోని వాగు అప్రోచ్ రోడ్డు' అనే శీర్షికన నవతెలంగాణలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం కూలీలతో ప్రమాదంగా ఉన్న చోట మట్టి పోయించి సమాంతరంగా చేశారు. సత్వరం స్పంధించి పనులు చేయించిన అధికారులను ఆ రూట్‌లో రాకపోకలు సాగించే ప్రజలు అభినందించారు.

యువకుడి అదృశ్యం కేసు నమోదు

నవతెలంగాణ-తాంసి

భీంపూర్ మండలంలోని మార్కగూడ గ్రామానికి చెందిన వెడ్మ జల్పతి(38) గత నెల జులై 24న ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లి పోయాడు. వెళ్లిన రోజు మరుసటి రోజు కుటుంబసభ్యులు ఎదురు చూసిన ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లి దేవత తన బంధువులకు పోన్ చేసి విషయం చెప్పింది. తమ వద్దకు రాలేదని బంధువు చెప్పడంతో ఎదురు చూసి ఇప్పటివరకు తన కుమారుడు ఇంటికి రాకపోవడంతో తన కొడుకు పూర్తి వివరాలతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అదృశ్యమైనట్టు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఖలీమ్ తెలిపారు. ఈ వ్యక్తి ఎక్కడైనా కన్పించిన వెంటనే ఈ నెంబరకు పోన్ 9000938082 చేయాలని తెలిపారు.

మైనర్‌లు వాహనాలు నడపొద్దు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మైనర్‌లు వాహనాలు నడుపొద్దని పట్టణ ట్రాఫిక్ సీఐ ప్రణయ్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని కుమురంభీం చౌక్‌లో ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలను పట్టుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాల నడుపాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని అన్నారు. ఇటీవల ఓ మైనర్ వాహనం నడుపుతూ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారని గుర్తు చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు.

అవార్డు గ్రహీత సన్మానం

నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త రాజ్ కుమార్ బాసెట్టి మిత్ర బృందం ఘనంగా సన్మానించారు. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ వారిచే స్వామి వివేకానంద జాతీయ అవార్డు 2024 తీసుకున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. స్వామి వివేకానంద యువతకిచ్చిన సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని, సామాజిక కార్యక్రమాలు చేయడం, సమాజాన్ని చైతన్య పర్చడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మిత్రబృందం విజయ్ కుమార్, కమలాకర్, వివేక్, రమణ పాల్గొన్నారు.



వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన



నవతెలంగాణ-కుభీర్

వన్యప్రాణుల సంరక్షణపై డోడార్నా గ్రామస్తులకు మంగళవారం అటవీశాఖ సెక్షన్ అధికారి లక్ష్మణ్, బీట్ అధికారి రాజేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవులను కాపాడుకోవాలన్నారు. వాటి ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉంటాయన్నారు. అదే విధంగా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని అన్నారు. అనంతరం అక్కడి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు లక్ష్మణ్, రాజేష్, గ్రామస్తులు రంగారావు, ఇందల్, గోరక్‌నాథ్ ఉన్నారు.

పైపులైన్ సరిచేసిన అధికారులు

- నవతెలంగాణకు స్పందన

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

పట్టణంలోని శ్రీరాంనగర్‌లో నెలకొన్న నీటి సమస్య నేపథ్యంలో నవతెలంగాణలో ప్రచురితమైన 'లీకేజీ సరిచేయరు నల్లాలు రావు' అనే శీర్షికకు మున్సిపల్ అధికారులు స్పంధించారు. పైపులైన్ సరిచేశారు. నాలుగో వార్డు కౌన్సిలర్ నాయిని స్రవంతి సంతోష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సదరు పైపులైన్ మరమ్మతు పనులు చేయించారు. తాగునీటి సమస్యను పరిష్కరించిన అధికారులు, వార్డు కౌన్సిలర్‌ను వార్డు ప్రజలు అభినందించారు.

పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర కార్యవర్గంలో పలువురికి చోటు

నవతెలంగాణ-లోకేశ్వరం

పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర కార్యవర్గంలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులకు చోటు లభించింది. హైదరాబాద్‌లో సోమ, మంగళవారాల్లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. అందులో అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎస్.మల్కాగౌడ్, బి.సురేష్‌రావు, పి.సదానందం, బర్ల చిన్నయ్య, ఎస్.శ్రీధర్‌రెడ్డి, ఆర్.కిరణ్ కుమార్, కె.సంజీవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎస్.దేవేందర్, ఆర్.నారాయణ, లాలు గంగాధర్ ఎన్నికైనట్లు పీఆర్టీయూటీఎస్ మండలాధ్యక్షుడు కే.రాజేందర్, ప్రధాన కార్యదర్శి జె.రాజారాం, మండల బాధ్యులు ఎం.మురళీధర్ తెలిపారు.

మహాత్ముని ముత్యాల హారాలు పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-ఉట్నూర్

మండల కేంద్రంలోని రాంజీ గోండు భవనంలో ముత్యాల హారం ప్రక్రియలో దామెర్ల నాగేశ్వరరావు రచించిన మహాత్ముని ముత్యాల హారాలు ఉట్నూర్ సాహితీ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహనీయుల జీవితాలు మార్గదర్శనమైనవని అన్నారు. నేటి సమాజంలో కవులు సమాజ శ్రేయస్సు కోసం రచనలు చేస్తూ సాహిత్యంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సాహితీ వేదిక అధ్యక్షులు జాదవ్ బంకట్ లాల్, ఐటీడీఏ ఈఈ రాథోడ్ భీంరావు, వ్యవస్థాపకులు మర్సుకోల తిరుపతి, పూర్వ అధ్యక్షులు ప్రక్రియ రూపకర్త రాథోడ్ శ్రావణ్, ప్రచార కార్యదర్శి ఆత్రం మోతీరామ్, కవులు డా.ఇందల్ సింగ్, పెందోర్ మాధవ్‌రావు, జాదవ్ మురళి, పరమేశ్వర్, సాకీవార్ ప్రశాంత్ కుమార్, పవార్ వినోద్ కుమార్, సుర్పం ప్రభు పాల్గొన్నారు.

ప్రహారీ గోడ నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-బోథ్

మండలంలోని బాబేరతాండ ప్రభుత్వ పాఠశాలలో ప్రహారిగోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే నిధులతో రూ.10లక్షలు మంజూరు చేసి, ప్రహారి గోడ నిర్మాణం చేపట్టామని అన్నారు. గ్రామంలో అన్ని రకాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని అన్నారు. ఆలయ నిర్మాణానికి గతంలో కేసీఆర్ ప్రభుత్వం రూ.50లక్షలు మంజూరు చేసి ఆలయ నిర్మాణం చేశామని అన్నారు. రాబోయే రోజుల్లో రోడ్ల నిర్మాణం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, సురేందర్ యాదవ్, స్వామి, సుధీర్ రెడ్డి, సదానందం, బాబూసింగ్ పాల్గొన్నారు.

పీఎం యశస్వి పథకం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి యశస్వి పథకం కింద ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 9, 10 తరగతుల విద్యార్థులకు రూ.75 వేలు, ఇంటర్ విద్యార్థులకు రూ.1 లక్ష 25 వేల చొప్పున ఉపకార వేతనం అందిస్తారని తెలిపారు. 9వ, 11 వ తరగతిలో ఉన్నత తరగతి పాఠశాలలో చదువుతున్న వారు కూడా అర్హులని, అభ్యర్థులకు గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1 లక్ష 50 వేలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2 లక్షలకు మించి ఉండరాదని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే యశస్వి ప్రవేశ పరీక్ష-2023లో మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుందని, బీసీ, ఈబీసీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు ఈ నెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో మీ -సేవ కేంద్రాలలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు సహకారంతో మండలంలోని ఎలుకపెల్లి గ్రామానికి చెందిన జునుగరి రాజన్నకు రూ.54 వేలు, ఎల్లూరు గ్రామానికి చెందిన డోకె మల్లుకు రూ.30 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి బీజేపీ మండలాధ్యక్షుడు మధూకర్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యనారాయణ, కమలాకర్, పురుషోత్తం, గుండయ్య, సాయిబాబు, వెంకన్న పాల్గొన్నారు.

హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులకు బహుమతులు



నవతెలంగాణ-సిర్పూర్(టి)

హిందుస్థాన్ పెట్రోలియం గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో దసర, దీపావళి, క్రిస్మస్ పండగల నేపథ్యంలో లక్కీ డిప్ ద్వారా భహుమతులు అందజేస్తున్నట్లు ఆ ఏజెన్సీ నిర్వాహకుడు ఖుర్షీద్ అహ్మద్ తెలిపారు. కొత్తగా గ్యాస్ పోయిలను కొనుగోలు చేస్తున్నటువంటి వినియోగదారులకు పలు రకాల ఎలక్ట్రానిక్ వస్తువులను బహుమతులుగా ఇవ్వనున్నట్లు, మండలంలోని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కోరారు.

ముందస్తు దసరా ఉత్సవాలు



నవతెలంగాణ-కెరమెరి

ఆదివాసుల ఆరోధ్యదైవం జంగుబాయి పుణ్యక్షేత్రానికి మంగళవారం ఆదివాసీ గిరిజనులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కోరిన కోరికలు నెరవేర్చ దేవతగా ప్రసిద్ధి చెందిన జంగుబాయి పుణ్యక్షేత్రానికి వివిధ గ్రామాల నుంచి గిరిజనులు తరలివచ్చారు. ముందస్తు దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జంగుబాయి దేవతకు గిరిజన సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించారు. అనంతరం పుణ్యక్షేత్రంలో ఆలయం ముందు సాంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు నృత్యాలు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు ఆసిఫాబాద్ సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని సదాశివ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మండపాల వద్ద కొనసాగుతున్న అన్నదానాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పూజలు అన్నదానాలు కొనసాగాయి. జిల్లా కేంద్రంలోని సాయి నగర్ బజరంగ్ యూత్ దుర్గాదేవి వద్ద పూజారి మహేష్ శర్మ ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కరాట్కార్ శంకర్, సభ్యులు మహేష్ గౌడ్, సింగరాజు, ప్రదీప్, ప్రహ్లాద్, సంతోష్, కిషన్‌గౌడ్, వెంకటేశ్వర్‌గౌడ్, సతీష్ పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలను దేవతగా పూజించే గొప్ప సాంస్కృతి తెలంగాణకు ఉందని దానిని కాపాడాల్సిన బాధ్యత ప్రస్తుత తరంతో పాటు భవిష్యత్తు తరాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఆవరణలో బతుకమ్మ వేడుకలు

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఆవరణంలో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలతో తయారుచేసిన భారీ బతుకమ్మను మధ్యలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. డీజే పాటలకు మహిళా ఉద్యోగులు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. డిపో మేనేజర్ విశ్వనాథ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన ఆర్టీసీ డీఎం

నవతెలంగాణ-కాగజ్‌నగర్



ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ విశ్వనాథ్ మంగళవారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దాశుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ నుండి వచ్చిన బహుమతిని సబ్ కలెక్టర్‌కు అందించారు. కాగజ్‌నగర్ బస్టాండ్‌లో ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాల గురించి సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా డీఎంను అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ ప్రయాణికుల సంఖ్య పెరిగిందని, ఆ రద్దీకి అనుగుణంగా బస్టాండ్‌లలో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు డీఎం వివరించారు.

అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం

- ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం ఎస్పి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, డీఆర్‌డీఓ దత్తారాం, డీటీడబ్ల్యుఓ రమాదేవితో కలిసి జిల్లా అధికారులు, విజిలెన్స్ కమిటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 2016 నుండి 2024 వరకు 288 కేసులు నమోదయ్యాయని, పోలీస్‌స్టేషన్లలో అట్రాసిటీ కేసు సంబంధిత పిటిషన్లు త్వరగా తీసుకొని తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. పీడీ యాక్టు, చార్జి షీటు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, జైనూర్ మండల ఘటనలో డీఎస్పితో కలిసి తదుపరి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ప్రతినెల పౌర హక్కుల దినోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలని, తహసీల్దార్, పోలీసు శాఖ అధికారులు, ఎంపీడీఓ తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. జిల్లాలో 2016 నుండి 2024 సెప్టెంబర్ 30 వరకు 28 కేసులు రిజిస్టర్ కాగా 36 తప్పుడు కేసులుగా నిర్ధారించగా 102 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, 13కేసులలో విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. జిల్లాలోని జైనూర్, సిర్పూర్‌తో పాటు వివిధ మండలాలలో మహిళలకు అవసరమైన శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని అట్రాసిటీ కేసులలో సమగ్ర విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, కేసు రిజిస్టర్ సమయంలో రాజీపడటం కాకుండా, దుర్వినియోగం జరగకుండా కేసు వివరాలను పరిశీలించి రిజిస్టర్ చేయాలని, దళారుల ప్రమేయం లేకుండా సరైన న్యాయం బాధితులకు అందేలా కృషి చేయాలని తెలిపారు. కేసు వివరాలపై ఆయా పోలీస్‌స్టేషన్‌ల నుండి కమిటీ సభ్యులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్, డిఎవిహెచ్‌ఓ సురేష్ కుమార్, విజిలెన్స్ కమిటీ సభ్యులు రేగుంట కేశవరావు, గణేష్, అశోక్, గోపాల్ నాయక్, సిడాం అర్జున్, గంగుబాయి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో క్రియాశీలకంగా వ్యవహరించాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

బీజేపీ సభ్యత్వ నమోగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి కార్యకర్త ఒక సైనికుని లాగా పని చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్‌బాబు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే వారం రోజుల పాటు కార్యకర్తలందరూ సభ్యత్వ నమోదు ప్రక్రియలో క్రియాశీలకంగా వ్యవహరించి పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేయించాలని తెలిపారు. అనంతరం చీలపల్లి గ్రామస్తులు తమ ఊరికి కొన్ని సంవత్సరాల క్రితం రోడ్డు మంజూరైనప్పటికిని అటవీ శాఖ అడ్డుకోవడంతో పనులు నిలిచిపోయాయని, రోడ్డు మార్గం లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే స్పందించి నిలిచిపోయిన రోడ్డు పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, మండల అధ్యక్షుడు ఎల్ములే శంకర్, నీరటి సత్యనారాయణ, అశోక్ ఆర్య, మండల ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, ఒడ్డెటి నాని, అశోక్ పాల్గొన్నారు.

కౌటాల : భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆరె సంక్షేమ సంఘం ప్రాంగణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రాథమిక సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్టీ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బండి రాజేందర్‌గౌడ్, మండల అధ్యక్షుడు వాను పటేల్, సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్‌చార్జి ఎల్ములే మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి మిథున్ కవిరాజ్, సత్తయ్య, బండురావు, తిరుపతిగౌడ్, తిరుపతి పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మండలంలోని 21 పోలింగ్ కేంద్రాల్లో కార్యకర్తలు సభ్యత్వ నమోదును ఇంటింటికి వెళ్లి చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు మధూకర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లూరు, ఎలుకపెల్లి గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు చేశారు. మండలంలో ప్రతి బూతులో సభ్యత్వ నమోదును చేసేలా కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, శక్తి కేంద్రం ఇన్‌చార్జి నాగేష్, నాయకులు వెంకన్న, ప్రభాకర్, అంకులు పాల్గొన్నారు.



సిర్పూర్(టి)



కౌటాల

భీం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి




నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆదివాసుల ఆరాధ్య దైవం, తెలంగాణ పోరాట వీరుడు కుమురం భీమ్ వర్ధంతి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం మండలంలోని కుమురం భీమ్ జన్మస్థలమైన పాతరౌట గ్రామంలో భీమ్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న వేడుక సంబంధిత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా పోరాడి అసువులు బాసిన ఆదివాసి ఆరాధ్య దైవం కుమురం భీం వర్ధంతి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు. ఈ నెల 17న వర్ధంతి, 22న జయంతి వేడుకలు నిర్వహించనున్నందున అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు సమన్వయంతో కృషి చేసి వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. వేడుకల సందర్భంగా ఆయా శాఖల అధికారులకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. గ్రామ సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్‌రావు, డీఈ కృష్ణ, ప్రత్యేక అధికారి పాల్గొన్నారు.

2008 ఏజెన్సీ డీఎస్సీ అభ్యర్థుల జాబితా ప్రకటించాలి

నవతెలంగాణ-ఉట్నూర్



2008 ఏజెన్సీ డీఎస్సీ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని టిటిఎఫ్ రాష్ట్ర నాయకులు గణేష్ రాథోడ్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలో ఐటిడిఎ పిఓ కుష్బూ గుప్తాను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ 2008 ఏజెన్సీ డీఎస్సీ గిరిజన అభ్యర్థుల సీనియర్ లిస్టు విడుదల చేసి గిరిజన అభ్యర్థుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకుండా, జనరల్ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను భర్తీ చేయడం సరైంది కాదన్నారు. ముందుగా ఏజెన్సీ డీఎస్సీ భర్తీ చేసిన తర్వాతనే జనరల్ డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని కోరారు. పీఈటీలను అప్‌గ్రేడ్ చేస్తూ, సిఆర్‌టిలుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు రెగ్యులర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ రవీందర్, రాష్ట్ర నాయకులు పవార్ అశోక్, అనార్ సింగ్, పుష్పలత పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నిర్మల్

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ స్పందన దివ్యాంగుల హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అర్హులైన వారందరికీ 35కిలోల బియ్యం వచ్చే అంత్యోదయ కార్డులు ఇవ్వాలన్నారు. స్వయం ఉపాధి రుణాలు, ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ప్రతినెలా దివ్యాంగులకు ప్రత్యేక ఫిర్యాదు కార్యక్రమం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, లింగన్న, రాజేష్, భీమన్న, గణేష్, జ్యోతి, సునీత, రాజేశ్వర్ పాల్గొన్నారు.

దుబ్బగూడలో వైద్య శిబిరం



నవతెలంగాణ - వాంకిడి

మండలంలోని కొత్త దుబ్బగూడ గ్రామంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించి పొడిదినం నిర్వహించారు. వర్షాకాలంలో దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని, దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే పొడిదినం పాటిస్తే దోమల లార్వాను, దానిద్వారా వచ్చే వ్యాదులను నివారించవచ్చని అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో 35 మందిని పరీక్షించి జ్వరాలతో బాధపడుతున్న ఇద్దరి రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, హెల్త్ అసిస్టెంట్ సునీత, ఎంఎల్‌హెచ్ ఉమరత్నమాల, భగవాన్‌దాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు విధులకు హాజరు కావడంలేదని ఫిర్యాదు



నవతెలంగాణ - తిర్యాణీ

ఉపాధ్యాయులు సరిగా విధులకు హాజరుకావడం లేదని గత నెల పోలీస్ శాఖ నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉపాధ్యాయుడు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ రిటైర్డ్ ఉపాధ్యాయుడు జిల్లా మేడి అయిన కుర్సెంగ మోతీరాంపై ఉపాధ్యాయులు పోలీస్‌స్టేషన్‌తో పాటు తుడుందెబ్బ రాయి సెంటర్ల గిరిజన సంఘాల నాయకులకు వినతిపత్రాలు అందజేసి చర్యలు తీసుకోవాలని కోరారు. సోమవారం జిల్లా ఆదివాసీ భవనంలో ఏర్పాటు చేసిన రాయిసెంటర్ సమావేశానికి మోతీరాం వెళ్లకపోవడంతో రాయిసెంటర్ పెద్దలు, ఉపాధ్యాయులు, తుడుందెబ్బ నాయకులు, గిరిజన సంఘాల నాయకులు మోతీరాం జిల్లా మేడిగా, రాయి సెంటర్ నాయకుడిగా కొనసాగే నైతిక అర్హతను కోల్పోయినట్టు ఏకగ్రీవ తీర్మానం చేసినట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు కొట్నాక విజయ్, వెడ్మ భగవంత్‌రావు, భాస్కర్, గెడం సుభాష్, కొట్నాక గణపతి, ఉపాధ్యాయులు కొట్నాక ప్రవీన్, జనార్ధన్, యశ్వంత్‌రావు, భగవంత్‌రావు పాల్గొన్నారు.

మద్యపానం నిషేధానికి సహకరించాలని వినతి



నవతెలంగాణ-బెజ్జూర్

బెజ్జూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎలకపల్లి(బి) గ్రామంలో మద్యపానం నిషేధించాలని గ్రామస్తులు నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో గుడుంబా, మద్యం విక్రయించరాదని, తాగరాదని ప్రజలందరూ సమావేశమై నిర్ణయం తీసుకున్నారు. ప్రజల నిర్ణయాన్ని గౌరవించి వ్యాపారులు గుడుంబా, మద్యాన్ని విక్రయించకుండా సహకరించాలని కోరారు. ఈ విషయమై ఎస్సై విక్రమ్‌ను మంగళవారం గ్రామస్తులు కలిసి తీసుకున్న నిర్ణయానికి సహకరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామస్తులు తీసుకున్న నిర్ణయం మంచిదని, తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

నవతెలంగాణ - వాంకిడి

మండలంలోని బనార్ కొసార గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం పేకాట ఆడుతున్నారనే అందిన పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరుగురు పేకాటరాయళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.2200 నగదును స్వాధీనం చేసుకున్నారు.

పద్మశాలి సంఘం ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఇటీవల ఏర్పడగా మంగళవారం ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంతోష్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు వేముల బాలరాజు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చీలగని సుదర్శన్, ఉపాధ్యక్షులు చెలిమల అంజయ్య, భీమారం అధ్యక్షులు గుడిమల్ల వెంకటేశం హాజరయ్యారు. అధ్యక్షునిగా దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా కొంగ సంపత్‌కుమార్‌లు ఎన్నిక కాగా వీరిచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.



చిరు వ్యాపారస్తులకు గొడుగుల పంపిణీ

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని దేవాపూర్ గ్రామంలో దేవాపూర్ ఓరియంట్ గోల్డ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా ఎల్సీఐఎఫ్ కోఆర్డినేటర్ గొంది వెంకటరమణ చేతుల మీదుగా రోడ్డుపై కూరగాయాలు, చిరు వ్యాపారులకు గొడుగులు అందించారు. అన్ని కాలాలకు ఉపయోగపడే విధంగా ఉండే భారీ గొడుగులను పంపిణీ చేశారు. దీంతో పాటుగా దేవాపూర్లో ఇటీవల కార్పెంటర్ శ్రీనివాస్ మృతి చెందగా వారికి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబానికి తన వంతుగా రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యుడు బొల్లు రమణారెడ్డి పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ

నవతెలంగాణ-తాండూర్

సింగరేణి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను మండలంలోని మాదారం టౌన్షిప్లో అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్ఓటూ జీఎం రాయమల్లు తెలిపారు. మంగళవారం మాదారం టౌన్ షిప్లో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ నెల 10న మాదారం కోదండ రామాలయ ప్రాంగణంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ వేడుకలలో సింగరేణి కార్మికులు కార్మికేతర కుటుంబాల మహిళలు పాల్గొనాలని కోరారు. తీరక్క పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలందరూ సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయలని కోరారు. వీరి వెంట పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతి, గుర్తింపు సంఘం ఏఐటీయూ ఏరియా ఉపాధ్యక్షుడు భయ్యా మొగిలి, ఐఎన్టీయూసీ సెంటర్ కమిటీ సభ్యుడు మందనపు రామారావు, సివిల్ డిపార్ట్మెంట్ అధికారి శ్రీనివాసులు ఉన్నారు.

ట్యాంక్ బస్తీలో కార్డెన్ సెర్చ్



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని సోమగూడెం ట్యాంక్ బస్తీలో మంగళవారం మందమర్రి సీఐ శశిధర్రెడ్డి, కాసిపేట, మందమర్రి, దేవాపూర్, రామకృష్ణాపూర్ పోలీస్స్టేషన్ పరిధి పోలీస్ సిబ్బందితో పాటు నార్కోటిక్ డాగ్ ఫోర్స్తో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు ఈ ప్రాంతంలో ఉంటున్నారా లేదా అపరిచిత వ్యక్తులకు ఇక్కడ ఎవరైనా షెల్టర్ ఇస్తున్నారా అనే కోణంలో విచారిస్తూ ప్రతి ఒక్కరి ఆధార్ కార్డ్, గుర్తింపు కార్డ్ పరిశీలించారు. అదే విధంగా ఈ ప్రాంతంలో నివసించే వారి ద్విచక్ర వాహనాలు, ఆటోల ఆర్సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సు తనిఖీ చేశారు. సరైన ధృవీకరణ పత్రాలు లేని, నెంబర్ ప్లేట్ లేని 36 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను గుర్తించి వాటిని అక్కడికక్కడే సరి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మందమర్రి సీఐ శశిధర్రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు సైబర్ క్రైం, గంజాయి నియంత్రణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్, కొత్త చట్టాలు, మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించారు. భూ కబ్జాలకు పాల్పడిన, భూమి సంబంధిత గొడవలలో పాల్గొన్నా లేదా అమాయకులను మోసం చేసినా వారిపై న్యాయ పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రౌడీ షీట్ తెరుస్తామన్నారు. వాహనదారులు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. తనిఖీల్లో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న షాపులో సోదా చేసి అక్రమంగా నిలువ ఉంచిన రూ.7606 విలువ మద్యంను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కూల్చడం సరికాదు

- మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్రావు



నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్రావు కూల్చివేయాడం సరికాదని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్రావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఎన్ని ఆస్పత్రులు నిర్మించినా స్వాగతిస్తామని, అభివృద్ధి పేరు చెప్పి ఇలా బిల్డింగ్లను తొలగించడన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. దివాకర్రావుకు మంచి పేరు రావొద్దనే ఉదేశ్యంతోనే మార్కెట్ యార్డ్ భవనాన్ని నెలమట్టం చేశారాని ఆవేదన వ్యక్తం చేశారు. దివాకర్రావు హాయంలోనే మంచిర్యాల జిల్లా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. అంతర్గం బ్రిడ్జ్ నిర్మాణం మధ్యలోనే నిలిపేశారని, మునిగే చోటనే స్మశాన వాటిక నిర్మిస్తున్నారని అన్నారు. దౌర్జన్యంగా మార్కెట్ లోని బిల్డింగ్లను తొలగించరని దాని వల్ల వ్యాపరస్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయన్నారు. ఇవన్నీ మంచిర్యాల ప్రజలు గమనిస్తున్నారని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. 9 నెలలు గా ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు ఎన్ని చేశారో అంత లిస్ట్ చేసి సిద్ధాంగ ఉంచామని సమయం వచ్చినపుడు అవన్నీ బయట పెడుతామని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య కౌన్సిలర్ అంకం నరేష్, గాదె సత్యం, విజిత్ రావు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు

నవతెలంగాణ-జన్నారం

సద్దుల బతుకమ్మ సంబరాలకు సంబంధించిన పనులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు కొబ్బెరి కాయ కొట్టి ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజాఫర్ నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. బతుకమ్మ ఆడే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సదుపాయాలు సమకూరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్రెడ్డి సుభాష్రెడ్డి, ఇసాక్, మచ్చ శంకరయ్య, హజారుద్దీన్, లక్ష్మీనారాయణ, దుమల రమేష్, ఇందయ్యా, కరుణాకర్, ఫసియుల్లా, రియాజుద్దీన్, ప్రశాంత్, ప్రవీణ్, రేగుంట ప్రదీప్, పంకజ, నోముల రాజకుమార్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని వెల్గనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009-10 సంవత్సరం పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో వ్యాపారాలు, ఉద్యోగాల్లో స్థిరపడ్డ వారు 15 సంవత్సరాల తర్వాత ఒక్కచోట చేరి వారి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకున్నారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పుర విద్యార్థులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-నస్పూర్



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, డీఆర్డీఓ కిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళతో కలిసి కొనుగోలు కేంద్రాల నిర్వహణపై కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులు, ఏపీఎం, సీసీలు, బుక్ కీపర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలని అన్నారు. రైతులకు ఏ రకం ధాన్యం క్వింటాల్కు రూ.2 వేల 320లు, సాధారణ రకానికి రూ.2 వేల 300 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు సమయంలో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్, ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రం తప్పనిసరిగా ఉండాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగు నీరు, నీడ, కుర్చీలు మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతులు వారి పరిధిలోని వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకొని రావాలని, ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

లక్ష్యం ముందు కష్టాలు బలాదూర్

- నాలుగు పదుల వయసులో కొలువు సాధించిన వైనం
- స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైన నిరుపేద

నవతెలంగాణ-హాజీపూర్



చదువుకునాలనే లక్ష్యం మందు ఆర్థిక పరిస్థితులు అడ్డుకావని, నిరూపించాడు ఓ నిరుపేద కుటుంబానికి చెందిన తొడేటి శ్రీనివాస్ నాలుగు పదుల వయస్సులో డీఎస్సీలో ఉద్యోగం సాదించాడు. కుటుంబ పరిస్థితులు అంతంత మాత్రమే.. చదువులకి కష్టపడ్డ రోజులు.. ఉద్యోగ సాధించేందుకు ఎన్నో ప్రయత్నాలు.. విసుగు చెందకుండా ఓపికతో 42 ఏండ్ల వయస్సులో డీఎస్సీలో కొలువు సాధించాడు. మండలంలోని నమ్నూర్ గ్రామానికి చెందిన తోడేటి రాజగౌడ్, చిలుకమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, ఓ కూతురు అందులో మొదటి సంతానమైన శ్రీనివాస్ 7వ తరగతి వరకు రెగ్యులర్గా చదివాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు మధ్యలోనే ఆపేశాడు. పదో తరగతి ప్రయివేట్లో రాసి పాస్ అయ్యాడు. ఇంటి వద్ద నుండే అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేశాడు. అంతలోనే వివాహం చేసుకున్నాడు. ప్రయివేట్ ఉద్యోగం చేస్తూనే 2008-9లో బీఎడ్ పూర్తి చేశాడు. గతంలో రెండు సార్లు డీఎస్సీ, గురుకులం రాసిన ఉద్యోగం సాధించ లేకపోయాడు. నిరాశ చెందకుండా అతని భార్య ప్రోద్భలంతో కొలువు సాధించాలనే తపనతో ఈ ప్రయత్నంలో జిల్లాలో 7వ ర్యాంక్ సాధించాడు. 1.3లో సెలెక్ట్ అయ్యాడు. మంగళవారం వెలువడిన తుది ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ సోషల్ టీచర్ కొలువు సాధించాడు. శ్రీనివాస్కు ప్రస్తుతం బీటెక్ చదువుతున్న కూతురు ఉంది. ఉపాధ్యాయ కొలువు సాధించిన శ్రీనివాస్ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

ఎన్నికల హామీల అమలుకు కృషి చేస్తాం

నవతెలంగాణ-నస్పూర్



ఎన్నికల హామీల అమలుకు కృషి చేస్తున్నామని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. మంగళవారం ఆర్కే-5 గనిలో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అవగాహన లేని కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను అయోమయానికి గురి చేయడానికి కొన్ని సంఘాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. తాము గత 20 సంవత్సరాల నుంచి కంపెనీకి వచ్చిన స్థూల లాభం, కంపెనీ అభివృద్ధికి ఉపయోగించే మొత్తాన్ని మినహాయించి నికర లాభాల మొత్తం నుంచి కార్మికులకు పంచిన లాభాల వాటా శాతాన్ని తాము అన్ని గనులలో కార్మికులు అర్థమయ్యే విధంగా గోడ ప్రతులు వేసామని తెలిపారు. అవి చూశాక కార్మికులకు ఈ కార్మిక సంఘాలు వారి ఉనికి కోసం చేసే ప్రయత్నాలు గ్రహించారన్నారు. కార్మికులను అయోమయానికి గురి చేయడానికి ప్రయత్నించిన కార్మిక సంఘాలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. గుర్తింపు కార్మిక సంఘం గా గుర్తింపు పత్రం 8 నెలలు ఆలస్యమైనప్పటికీ తాము కార్మికుల పక్షానే ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించామని అన్నారు. కారుణ్య నియామకాలలో 35 సంవత్సరాల ఉన్న వయోపరిమితిని 40 సంవత్సరాలకు పెంచడానికి కృషి చేశామని తదితర కార్మికుల సమస్యలను పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, ఏరియా కార్యదర్శి ప్రసాద్రెడ్డి, ఫిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగ్ రావు, కాంట్రాక్ట్ వర్కర్స్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ పాల్గొన్నారు.

విద్యారంగ ప్రయివేటీకరణకు యత్నం

- డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శామ్యూల్



నవతెలంగాణ-మంచిర్యాల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను కార్పొరేట్, ప్రయివేటి కారణ చేసే కుట్ర చేస్తున్నాయని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శామ్యూల్ అన్నారు. మంగళవారం జిల్లా విద్య పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు మోతె జయ కృష్ణ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రం లోని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బడ్జెట్లో విద్య రంగానికి అతి తక్కువ నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. కామన్ స్కూల్ సిస్టం ప్రవేశ పెట్టి పేద, ధనిక వర్గాలకు ఒకే చోట విద్య అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో విద్య రంగానికి తక్కువ బడ్జెట్ కేటాయించడం పాఠశాలల మూసివేతకు జీఓ నెంబర్ 25 నిలిపేయాలని, ప్రాథమిక విద్యలోనే పూర్వ ప్రాథమిక విద్యను చేర్చడం ఇంటర్ నేశనల్ స్కూల్లకు బదులు 30 వేల ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు నియంత్రన దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలనే పలు అంశాలపై చర్చ నిర్వహించారు. సమావేశంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆసంపల్లి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు జాకీర్, కుమార్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

మందుబాబులకు టికెట్లు కట్..!

- పార్టీ పదవుల కూడా ఇవ్వం
- నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పీఎస్సార్
- కార్యకర్తలతో ప్రమాణాలు చేయిస్తున్న వైనం

నవతెలంగాణ-హాజీపూర్



మంచిర్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మద్యం మానిపించేందుకు ప్రమాణాలు చేయిస్తున్నారు. ఇప్పటికే పలు సందర్భాల్లో వందల మంది కాంగ్రెస్ కార్యకర్తలతో ప్రమాణాలు చేయించారు. గాంధీ జయంతి సందర్భంగా 630 మందితో ప్రమాణం చేయించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

మద్యం మానేయాల్సిందే..

తమ కార్యకర్తలకు రాజకీయ భవిష్యత్ ఉండాలంటే మద్యం సేవించడం మానిపించాలని పీఎస్సార్ కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మద్యం మత్తులో అధికారులకు ఫోన్లు చేసి బెదిరించడాలు, గొడవలకు పోవడం లాంటి కార్యక్రమాలు జరగకూడదని సంకల్పించారు. దీని కోసం ఏకంగా మద్యం అలవాటు ఉన్న వారికి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు కేటాయించబోమని, నామినేటెడ్, పదవులకు కూడా వుండవని ప్రకటించారు. దీని కోసం నాయకులు, కార్యకర్తలతో ప్రమాణాలు చేయిస్తున్నారు. ప్రమాణాలు చేయని వారిని పిలిపించి మందలిస్తున్నారు. ప్రమాణాలు చేసిన వారి గురించి రహస్యంగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు.

ఇరకాటంలో పడ్డాము..

భహిరంగంగా ప్రమాణం చేసి మద్యం తాగితే ఇటు ఎమ్మెల్యే నుంచి చివాట్లు అటు బయట పార్టీల నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని కొందరు ఇరకాటంలో పడ్డామంటూ చర్చించుకుంటున్నారు. ఎలాగైతే నేమి కొందరైతే మద్యానికి దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. ఇంకొందరు దసరా అనంతరం ఎమ్మెల్యే ముందు ప్రమాణం చేయడానికి సిద్ధపడినట్లు తెలుస్తోంది.

బీసీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి



మంచిర్యాల: బీసీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50 శాతం సీట్లు కేటాయిస్తు చట్టం కల్పించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లకు చట్ట భద్దత కల్పిస్తూ ఒక్కొక్క కార్పొరేషన్కు రూ.రెండు వేల కోట్ల నిధులు విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో రూ.లక్ష కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. బీసీ ఫెడరేషన్లకు పాలక మండల్లు ఏర్పాటు చేసి చట్ట భద్దత కల్పించాలన్నారు. బీసీ కార్పొరేషన్కు చైర్మన్ను నియమించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అత్యాచార నిరోధక చట్టం బీసీలకు సైతం వర్తింపజేయాలని కోరారు. తమ బీసీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి బీసీల పక్షాన నిలబడాలని కోరారు. లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు కర్రే లచ్చన్న, జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్, నాయకులు శాఖపురి బీమ్ సేన్, చంద్రమౌళి, బండ సతీష్, రాజేశం పాల్గొన్నారు.

రోగులకు అసౌకర్యం కలగొద్దు



లక్షెట్టిపేట: ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు అసౌకర్యం కలవకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి, వెంకటరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చందారం వైద్య శిబిరాన్ని ప్రారంభించి వచ్చిన రోగులను పరీక్షించి, తగిన మందులు అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్రాజ్ మాట్లాడుతూ రోగుల పట్ల అలసత్వం వహించకుండా సమస్యలను తెలుసుకుని తగిన వైద్యం అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆస్పత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి తీసుకొస్తున్న గర్భిణుల వివరాలను, 102 అంబులెన్స్ సర్వీస్ వివరాలను తెలుసుకున్నారు. వైద్య సేవలను, వైద్య సిబ్బంది వివరాలు, రిజిస్టర్లు నమోదు చేయాలని, అదేవిధంగా అన్ని రూములను పరిశుభ్రంగా ఉంచాలని, ల్యాబ్కు సంబంధించిన వస్తువు సామాగ్రిని డిజిటల్ మెయింటెనెన్స్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సురేష్, డాక్టర్ పవిత్ర, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాదరావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ఫయాజ్, డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్లను నియంత్రించాలి

దండేపల్లి: ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కలిసి రావాలని ప్లాస్టిక్ వస్తువులతో వాతావరణం కాలుష్యం అవుతుందని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడవద్దని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని గూడెం గ్రామంలో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని రికార్డులు పరిశీలించి గ్రామంలో చేపట్టిన పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. అంగన్వాడీ కేంద్రాలు గ్రామంలోని కిరాణా దుకాణాలలో ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఒకేసారి వాడి పడేసే క్యారీ బ్యాగ్స్ మాత్రమే వాడాలని అవగాహన కల్పించారు. గ్రామంలోని డంపింగ్ యార్డ్స్, శ్మశాన వాటికను పరిశీలించారు. గ్రామ ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ జెఆర్ ప్రసాద్, మండల పంచాయతీ అధికారి విజయ్ ప్రసాద్ ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

తాండూర్: మండలంలోని రేచీని గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం బారేపెల్లి లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. నాబార్డ్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీ రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ వారు కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఆటపాటల ద్వారా మ్యాజిక్ షో ద్వారా గ్రామ ప్రజలకు బ్యాంకు లావాదేవీలు పొదుపు పథకాలు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రాజేందర్ మాట్లాడుతూ సరస్వతి గ్రామీణ బ్యాంకులో సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. వ్యవసాయదారులు మహిళా సంఘాల సభ్యులు పొదుపు పథంలో నడుచుకోవాలని సూచించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రభుత్వం అమలు చేసే సాధారణ, ప్రమాద భీమా పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఖాతాదారులు వినియోగించుకోవాలని కోరారు. ఖాతాదారులు ఆన్లైన్ లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నగదు రహిత లావాదేవీల వల్ల కాలం, సమయం కలిసి వస్తుందని తెలిపారు. వ్యవసాయదారులు సకాలంలో పంట రుణాలు చెల్లించి తిరిగి రుణాలు పొందాలన్నారు. స్వయం సహాయక బృందాల సభ్యులు సకాలంలో కిస్తీలను చెల్లించాలని కోరారు. రుణమాఫీ విషయంలో రైతుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కార్తిక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
బుధవారం | అక్టోబర్ 09, 2024 | www.navatelangana.com

ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరించేందుకు బీజేపీ యత్నం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్ పరం చేసే యత్నాలు సాగిస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ ఆరోపించారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కార్మికుల పట్ల అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసి, ప్రయివేట్ వారికి అప్పగించేలా కేంద్రం వ్యవహరిస్తుందన్నారు. దీని కారణంగా కార్మికుల బతులు చిన్నభిన్నం అవుతాయన్నారు. ప్రజల కొనుగోలు శక్తిని తగ్గించారని ఆరోపించారు. కొనుగోళు శక్తి లేక పోతే పరిశ్రమలు ఎలా కొనసాగుతాయని ప్రశ్నించారు. కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవేందర్, నాయకులు పాల్గొన్నారు.

ఇండ్లలో నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు

నవతెలంగాణ-తాండూర్

గంజాయి వాడకం, అమ్మకాలు కొనుగోళ్లను నిషేధించేందుకు అనుమానితుల ఇండ్లలో బెల్లంపల్లి డివిజన్ పోలీసులు మంగళవారం నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు నిర్వహించారు. బెల్లంపల్లి పరిసర ప్రాంతాల్లోని రహస్య ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించారు. గంజాయి సేవించే వారికోసం గాలించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ మాట్లాడుతూ చిన్న వయసులో చెడు వ్యసనాలకు బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయికి అలవాటు పడి ఆర్థికంగా శారీరకంగా అనారోగ్యం పాలవుతున్నారన్నారు. విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని సులభంగా డబ్బులు సంపాదించాలని చెడు ఆలోచనతో పక్క రాష్ట్రాల నుంచి గంజాయి తీసుకువచ్చి విక్రయాలకు పాల్పడుతున్నావారు పట్టుబడితే కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్లు, సేవిస్తున్నట్లు సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. తనిఖీల్లో బెల్లంపల్లి 2వ పట్టణ ఎస్ఐ మహేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT : : ADILABAD
ARB NO.395 / 2024

Between:-
M/s.MARGADARSI CHIT FUND PVT.,LTD.,BRANCH:ADILABAD. ......DISPUTANT
VERSUS
ERRAM SANTHOSH KUMAR & Others ....OPPONENT

2. ERRAM VIJAY KUMAR, S/O.E.GANGANNA, AGE:34 Yrs, R/O.H.NO:3-1-1-3/436/4/1, NR:URDHU HIGH SCHOOL, KRANTHI NAGAR, POST & DIST:ADILABAD.
3. KRISHNAPALLY SHYAM SUNDER, S/O.K.NARSIMULU, AGE:49 Yrs, R/O.H.NO:8-168, SUBHASH NAGAR, POST & DIST:ADILABAD.

Where as the Disputant M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Company in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.36,069=00** and the same is posted for your appearance in the above said Tribunal on: **29-10-2024** at 11.00 A.M. if you failed to attend the said Tribunal on the date the matter will be heard and decided ex-parte.

//By order of the Deputy Registrar of Chits, Adilabad//
Place :Adilabad,
Date: 06-10-2024.
M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Branch:Adilabad, Rep by its:Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT : : ADILABAD
ARB NO.402 / 2024

Between:-
M/s.MARGADARSI CHIT FUND PVT.,LTD.,BRANCH:ADILABAD. ......DISPUTANT
VERSUS
CHOUHAN GOPICHAND & Others ....OPPONENT

1. CHOUHAN GOPICHAND, S/O.CH.BIKKU, AGE:39 Yrs, R/O.H.NO:1-16, VIDYANAGAR COLONY, POST & MDL:NARNOOR, DIST:ADILABAD.
2. JADHAV RAMESH, S/O.J.SAKKULAL, AGE:51 Yrs, R/O.H.NO:1-209, VILL:LAKKARAM, POST & MDL:UTNOOR, DIST:ADILABAD.
3. CHAWAN VENUGOPAL, S/O.CH.BIKKU, AGE:48 Yrs, R/O.H.NO:3-73, DURGA NAGAR, POST & MDL:NARNOOR, DIST:ADILABAD.
5. JADHAV INDAL, S/O.J,LAL SINGH, AGE: 41 Yrs, R/O.C/O.GOKUL, RAM NAGAR, POST & MDL:UTNOOR, DIST:ADILABAD.
6. CHAWAN PREMSINGH, S/O.CH.RAMDHAN, AGE:51 Yrs, R/O.FLAT NO.A2, RATHOD APTS, NR:KCB GARDEN, RAMNAGAR, POST & DIST:ADILABAD.

Where as the Disputant M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Company in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.2,52,073=00** and the same is posted for your appearance in the above said Tribunal on: **29-10-2024** at 11.00 A.M. if you failed to attend the said Tribunal on the date the matter will be heard and decided ex-parte.

//By order of the Deputy Registrar of Chits, Adilabad//
Place :Adilabad,
Date: 06-10-2024.
M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Branch:Adilabad, Rep by its:Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT : : ADILABAD
ARB NO.404 / 2024

Between:-
M/s.MARGADARSI CHIT FUND PVT.,LTD.,BRANCH:ADILABAD. ......DISPUTANT
VERSUS
PAWAR VIKRAM SINGH & Others ....OPPONENT

1. PAWAR VIKRAM SINGH, S/O.P.KANIRAM, AGE:38 Yrs, R/O.H.NO:1-80, VIL & POST:THADIHATHNOOR, MDL:NARNOOR, DIST:ADILABAD.
2. RATHOD MOHAN, S/O.R.DEV SINGH, AGE:48 Yrs, R/O.C/O.JADHAV SHYAM, NR:MRO OFFICE, POST & MDL:DAHEGAON, DIST:K B ASIFABAD.
3. JADHAV UPENDER, S/O.J.PARSHURAM, AGE:36 Yrs, R/O.H.NO:1-141, MAIN ROAD, NR:HANUMAN TEMPLE, THADIHATHNOOR, POST & MDL:NARNOOR, DIST:ADILABAD.
4. RATHOD RAVINDER,, S/O.R.SHESHURAO, AGE:42 Yrs, R/O.H.NO:1-41, VILL & POST:THADIHATHNOOR, MDL:NARNOOR, DIST:ADILABAD.
5. RATHOD RAVINDER, S/O.R.HARI, AGE:46 Yrs, R/O.H.NO:1-126, NR:HANUMAN TEMPLE, POST & VILL:THADIHATHNOOR, MDL:NARNOOR, DIST:ADILABAD.
7. PAWAR KANIRAM, S/O.P.HEMAJI, AGE:65 Yrs, R/O.H.NO:1-80(FARMER), ST COLONY, THADIHATHNOOR, MDL:NARNOOR, DIST:ADILABAD.

Where as the Disputant M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Company in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.2,56,068=00** and the same is posted for your appearance in the above said Tribunal on: **29-10-2024** at 11.00 A.M. if you failed to attend the said Tribunal on the date the matter will be heard and decided ex-parte.

//By order of the Deputy Registrar of Chits, Adilabad//
Place :Adilabad,
Date: 06-10-2024.
M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Branch:Adilabad, Rep by its:Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT : : ADILABAD
ARB NO.407 / 2024

Between:-
M/s.MARGADARSI CHIT FUND PVT.,LTD.,BRANCH:ADILABAD. ......DISPUTANT
VERSUS
RATHOD SURENDER KUMAR & Others ....OPPONENT

2. ADE VASANTH RAO, S/O.A.RAMCHANDAR, AGE:54 Yrs, R/O.H.NO:2-26, RAMNAGAR, POST & MDL:NERADIGONDA, DIST:ADILABAD.
3. RUPAVATH BABULAL, S/O.R.BHEEMJI, AGE:52 Yrs, R/O.NEW HOUSE, NR:TAHSIL OFFICE, POST & MDL:NERADIGONDA, DIST:ADILABAD.
6. AJMERA DHAN SINGH, S/O.A.HARILAL, AGE:46 Yrs, R/O.PLOT NO.198, GAYATRI TOWNSHIP, VILL:VENKATAPUR, MDL & DIST:NIRMAL.
9. RUPAVATH SANDEEP, S/O.R.GOPICHAND, AGE:38 Yrs,R/O.H.NO:2-238/1, B/S.KCB GARDEN, RAMNAGAR, POST & DIST:ADILABAD.

Where as the Disputant M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Company in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.4,90,503=00** and the same is posted for your appearance in the above said Tribunal on: **29-10-2024** at 11.00 A.M. if you failed to attend the said Tribunal on the date the matter will be heard and decided ex-parte.

//By order of the Deputy Registrar of Chits, Adilabad//
Place :Adilabad,
Date: 06-10-2024.
M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Branch:Adilabad, Rep by its:Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT : : ADILABAD
ARB NO.394 / 2024

Between:-
M/s.MARGADARSI CHIT FUND PVT.,LTD.,BRANCH:ADILABAD. ......DISPUTANT
VERSUS
GORLA NAGESH & Others ....OPPONENT

1. GORLA NAGESH, S/O.G.NARSING, AGE:27 Yrs, R/O.H.NO:11-265, DASNAPUR, POST & DIST:ADILABAD.

Where as the Disputant M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Company in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.29,101=00** and the same is posted for your appearance in the above said Tribunal on: **29-10-2024** at 11.00 A.M. if you failed to attend the said Tribunal on the date the matter will be heard and decided ex-parte.

//By order of the Deputy Registrar of Chits, Adilabad//
Place :Adilabad,
Date: 06-10-2024.
M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Branch:Adilabad, Rep by its:Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT : : ADILABAD
ARB NO.408 / 2024

Between:-
M/s.MARGADARSI CHIT FUND PVT.,LTD.,BRANCH:ADILABAD. ......DISPUTANT
VERSUS
DEBBADIWAR ARUN KUMAR & Others ....OPPONENT

4. ALLURI PRASHANTH REDDY, S/O.A.RAMESH REDDY, AGE: 37 Yrs, R/O. Q.NO. D-535, GODAVARI COLONY, CCC NASPUR, POST & DIST:MANCHIRIAL.

Where as the Disputant M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Company in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.9,03,928=00** and the same is posted for your appearance in the above said Tribunal on: **29-10-2024** at 11.00 A.M. if you failed to attend the said Tribunal on the date the matter will be heard and decided ex-parte.

//By order of the Deputy Registrar of Chits, Adilabad//
Place :Adilabad,
Date: 06-10-2024.
M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Branch:Adilabad, Rep by its:Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT : : ADILABAD
ARB NO.401 / 2024

Between:-
M/s.MARGADARSI CHIT FUND PVT.,LTD.,BRANCH:ADILABAD. ......DISPUTANT
VERSUS
JADHAV GANESH & Others ....OPPONENT

3. JADHAV SURESH, S/O.J.RAYASAL, AGE:34 Yrs, R/O.C/O.MUKUND RAO, MAIN ROAD, POST & MDL:NERADIGONDA, DIST:ADILABAD.
4. JADHAV GOPAL, S/O.J.RAMESH, AGE:36 Yrs, R/O.H.NO:340/20/8, SRINAGAR COLONY, B/H.CHURCH, POST & DIST:ADILABAD.
5. ADE MAMATHA, W/O.R.RAMNIVAS, AGE:32 Yrs, R/O.H.NO:1-71, POST & VILL: GINNERA, MDL:INDERVELLY, DIST:ADILABAD.

Where as the Disputant M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Company in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.1,98,813=00** and the same is posted for your appearance in the above said Tribunal on: **29-10-2024** at 11.00 A.M. if you failed to attend the said Tribunal on the date the matter will be heard and decided ex-parte.

//By order of the Deputy Registrar of Chits, Adilabad//
Place :Adilabad,
Date: 06-10-2024.
M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Branch:Adilabad, Rep by its:Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT : : ADILABAD
ARB NO.410 / 2024

Between:-
M/s.MARGADARSI CHIT FUND PVT.,LTD.,BRANCH:ADILABAD. ......DISPUTANT
VERSUS
GURRALA THIRUPATHI & Others ....OPPONENT

1. GURRALA THIRUPATHI, S/O.G.SHANKARI, AGE:38 Yrs, R/O.H.NO:9-76, C/O.GANESH TEACHER, TEACHERS COLONY, POST & DIST:ADILABAD.
2. BALAVANTAPU PRAVEEN KUMAR, S/O.B.SAMPATH KUMAR, AGE:36 Yrs, R/O.FLAT NO.305, A-BLOCK, SRI SAIBABA RESIDENCY, RAMNAGAR, POST & DIST:ADILABAD.
3. PEDDURI VENKATESHAM, S/O.P.BAKKAIAH, AGE:48 Yrs, R/O.H.NO:1-1-170, SATHNALA QTRS, KAILASH NAGAR, POST & DIST:ADILABAD.
6. BOBBILLAPATI SUDHA RUSHMA, W/O.B.PRAVEEN KUMAR, AGE:35 Yrs, R/O.FLAT NO.305(PROP HOLDER), A-BLOCK, SRI SAI RESIDENCY, RAMNAGAR, POST & DIST:ADILABAD.

Where as the Disputant M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Company in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.13,57,194=00** and the same is posted for your appearance in the above said Tribunal on: **29-10-2024** at 11.00 A.M. if you failed to attend the said Tribunal on the date the matter will be heard and decided ex-parte.

//By order of the Deputy Registrar of Chits, Adilabad//
Place :Adilabad,
Date: 06-10-2024.
M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Branch:Adilabad, Rep by its:Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT : : ADILABAD
ARB NO.412 / 2024

Between:-
M/s.MARGADARSI CHIT FUND PVT.,LTD.,BRANCH:ADILABAD. ......DISPUTANT
VERSUS
KARAMTOTH LAVANYA KUMARI & Others .....OPPONENT

3. KORAMTOTH RAHUL, S/O.K.MANGTHA, AGE:42 Yrs, R/O.PLOT NO.33, RAGHAVENDRA COLONY, POST & DIST:NALGONDA.
4. AKKENAPALLY DEEPA, W/O.K.RAHUL, AGE:43 Yrs, R/O.PLOT NO.33, RAGHAVENDRA COLONY, POST & DIST:NALGONDA.
5. JULURI SRINU, S/O.J.ISTHARI, AGE:38 Yrs, R/O.H.NO:6-8-150/3/5, NEW HANUMAN NAGAR, NR:VENKATA SAI FUNCTION HALL, POST & DIST:NALGONDA.
7. MOGILICHARLA VENKANNA, S/O.M.PAPAIAH, AGE:50 Yrs, R/O.H.NO:5-11-72/1, 3RD LANE, SHANTHI NAGAR NR:LITTLE FLOWER COLLEGE, POST & DIST:NALGONDA.

Where as the Disputant M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Company in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.15,92,372=00** and the same is posted for your appearance in the above said Tribunal on: **29-10-2024** at 11.00 A.M. if you failed to attend the said Tribunal on the date the matter will be heard and decided ex-parte.

//By order of the Deputy Registrar of Chits, Adilabad//
Place :Adilabad,
Date: 06-10-2024.
M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Branch:Adilabad, Rep by its:Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT : : ADILABAD
ARB NO.409 / 2024

Between:-
M/s.MARGADARSI CHIT FUND PVT.,LTD.,BRANCH:ADILABAD. ......DISPUTANT
VERSUS
CHAWAN BALIRAM & Others ....OPPONENT

1. CHAWAN BALIRAM, S/O.CH.PRATHAP SINGH, AGE:39 Yrs,R/O.H.NO:3-14/4, PLOT NO.70, EMPLOYEES COLONY, RAM NAGAR, POST & DIST:ADILABAD.
2. CHAVAN SANDEEP, S/O.CH.PRATHAP SINGH, AGE:31 Yrs, R/O.H.NO:11-45, ESHWAR NAGAR, MDL:INDERVELLY, DIST:ADILABAD.
3. RATHOD RAVINDER, S/O.R.SOMLA. AGE:44 Yrs, R/O.H.NO:1-14/2, VILL:CHINCHUDARI KHANAPUR, MDL:INDERVELLY, DIST:ADILABAD.
4. KURSENGA VENKAT RAO, S/O.K.DHAVU, AGE:42 Yrs, R/O.C/O.U.LALU, EMPLOYEES COLONY, RAM NAGAR, POST & DIST:ADILABAD.
5. GOSKULA SRIKANTH S/O.G.NARSING RAO, AGE:32 Yrs, R/O.PLOT NO.105, EMPLOYEES COLONY, RAM NAGAR, POST & DIST:ADILABAD.

Where as the Disputant M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Company in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.9,16,078=00** and the same is posted for your appearance in the above said Tribunal on: **29-10-2024** at 11.00 A.M. if you failed to attend the said Tribunal on the date the matter will be heard and decided ex-parte.

//By order of the Deputy Registrar of Chits, Adilabad//
Place :Adilabad,
Date: 06-10-2024.
M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Branch:Adilabad, Rep by its:Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT : : ADILABAD
ARB NO.399 / 2024

Between:-
M/s.MARGADARSI CHIT FUND PVT.,LTD.,BRANCH:ADILABAD. ......DISPUTANT
VERSUS
KYATHAM MADHUKAR & Others ....OPPONENT

1. KYATHAM MADHUKAR, S/O.K.VIJAYA RAO, AGE:30 Yrs, R/O.H.NO:3-127, VILL:MEDARIPET, MDL:JANNARAM, DIST:MANCHIRIAL.
3. BAKKAMSHETTI MAHESH. S/O.B.THIRUPATHI, AGE:33 Yrs, R/O.H.NO:4-92, MEDARIPET, POST & MDL: JANNARAM, DIST:MANCHIRIAL.

Where as the Disputant M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Company in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs.1,65,512=00** and the same is posted for your appearance in the above said Tribunal on: **29-10-2024** at 11.00 A.M. if you failed to attend the said Tribunal on the date the matter will be heard and decided ex-parte.

//By order of the Deputy Registrar of Chits, Adilabad//
Place :Adilabad,
Date: 06-10-2024.
M/s.Margadarsi Chit Fund Pvt.,Ltd., Branch:Adilabad, Rep by its:Foreman.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT : : ADILABAD
ARB NO.406 / 2024

Between:-
M/s.MARGADARSI CHIT FUND PVT.,LTD.,BRANCH:ADILABAD. ......DISPUTANT
VERSUS
DEBBADIWAR ARUN KUMAR & Others ....OPPONENT

3. NALAM RAKESH, S/O.N.SURESH, AGE:36 Yrs, R/O.H.NO:2-4-172, KOLIPURA STREET, POST & DIST: ADILABAD.

